# : VALMIKI :

## CAST

Kasturi
C. S. R.
Bellamkonda Subba Rao
Ramakrishna Sastri
Parupalli Subba Rao
Master Sitarama Sharma
K. Srinivasan
V. Subba Rao
R. Suryanarayana
D. P. Ghatak

Thavamani Devi
Kumari
Dasari Kotiratnam
Bala Thiripura Sundari
Baby Radha
Baby Jumna

DIRECTION

**Ellis R. Dungan, M. L. Tandon**

PHOTOGRAPHY
**M. Md Masthan**

AUDIOGRAPHY
**V. Meenakshisundaram**

DANCES BY
**D. P. Ghatak**

EDITED BY
**G. K. Bhasker**
**Ramamoorthy**

STORY BY
**T. Veeraraghavaswamy**

MUSIC BY
**Master. Venu**

COSTUMES
**Vali S.**
**Venkateswaralu**

MAKE UP
**Ramachandran**
**Parameswaran**

PRODUCED AND PROCESSED
AT
**NEWTONE STUDIOS LTD., MADRAS**

# A BAMA FILMS PRODUCTION

**OUR NEXT**

# KANYAKUMARI

(IN TAMIL)

Sri Bharathi Press, Choolai, Mdraas.

(12) 1945

భామా ఫిలిమ్సు వారి

# వాల్మీకి




**Hear Song hits in H. M. V. Records**
**Price 1 Anna**

# కథా సంగ్రహము.

ప్రాతఃకాల సూర్యధ్యానానంతరం వాల్మీకి గాయత్రులు అడవికి సమిధలకై పోయిరి. బెబ్బులి అరుపువిని గాయత్రిపారిపోయెను. చెట్టుపై నుండి వాల్మీకి క్రిందపడి, తల రాతికికొట్టుకొనుటచే స్మృతితప్పిపోయెను. ఆదారినేపోవు చెంచులు అతనిని వారి గూడెమునకు తీసికొనిపోయిరి.

వాల్మీకి పులినోట పడెనని తలితండ్రులు దుఃఖించిరి. స్నేహితునికై గాయత్రి దిగులుపడెను.

చెంచు గూడెములోని వాల్మీకి ఆరోగ్యమునుపొందెను. మెదడునకు తాకిన రాతిదెబ్బచే అతనికి పూర్వ స్మృతి పూర్తిగాపోయెను. తానెవ్వరోకూడ అతనికి తెలియదు. చెంచు నాయకుడగు భీముడు అతనికి వసంతుడని పేరుపెట్టెను. భీముని ముద్దుబిడ్డ కోకిల. కోకిలావసంతుల స్నేహానురాగములు అభివృద్ధిగాంచి, వారు పెద్దవారైనంత ప్రణయరూపమునొందెను. ప్రకృతి సౌంద్యముచే యొప్పారు ఆయటవీప్రదేశములు వారి ప్రణయలీలలకు రంగస్థలములాయెను.

భీముడు పెద్దవాడైనంత నాయకత్వము వసంతుని కొసగబడెను. వసంతుడు దారిదోపిడుల నారంభించెను. తాను కొల్లగొట్టితెచ్చిన సంపదల నాతడు కోకిలకు ప్రేమకానుకగా అర్పించుచుండెను.

గాయత్రి వాల్మీకికై దిగులొంది కృశించిపోయెను. పాపము! వారి పవిత్రప్రేమయట్టిది! తండ్రిచేయు వివాహయత్నములు ఆమె కిష్టములేదు. బ్రహ్మచారిణిగా యుండవలెనని ఆమె సంకల్పము.

కోకిలా వసంతులు వివాహమాడ నిచ్చగించిరి. భీముడందుల కంగీకరించెను. వివాహము కోలాహలముగా జరిగెను.

'వాల్మీకి బ్రతికియున్నాడు' అని గాయత్రి అంతఃకరణ చెప్పుచుండెను. ఆమెకు అందుపై దృఢవిశ్వాసముకలిగెను. అతనిని కనుగొనవలెనని నిశ్చయించెను. అర్ధరాత్రివేళ ఒరులెరుగకుండ ఇంటినుండి బయలుదేరెను. దుర్గమారణ్యమార్గములబడి తిరుగసాగెను.

రావణునిబారినుండి లోకముల రక్షింపుమని నారదుడు మహావిష్ణువును ప్రార్థించెను. విష్ణువు తన రాబోవు రామావతారమును నారదునకు చూపి,, ఆ యవతార చరిత్రను వాల్మీకి లోకమునకు వెల్లడించగలందులకై అతనికి జ్ఞానోదయము గలుగజేయ నారదుని నియోగించెను.



నారదుడు వసంతుని మనసాక్కమారుగా ఎట్లు మార్చెనో, తరువాత కథను తెరపై చూడుడు.

## మంగళం.

1. నమోనమో లోకబాంధవ
నమోనమస్తే సూర్యనారాయణ ॥ న ॥
బ్రహ్మవిష్ణు రుద్రాత్ముడవీవే
పరంజ్యోతి స్వరూపుడ వీవే
పావన ధర్మాచరణ విభాత
భారతావనీ భాగ్యవిధాత ॥ న ॥

చెంచులు—కోరస్

2. ఎంత గొప్పోడివిర సెంచు! ఇం
కెవ్వరున్నారురా సెంచు, నీ సాటి!!
నీపేరు సెప్పితే నీ జాడయింటే
పసిపిల్లలు పాలుతాగరూ
పడుసుపిల్లలు పడకలొల్లరూ
ఆడోళ్లు మొగోళ్లు
ఎక్కడోళ్లక్కడే గడగడ ॥ ఎం ॥
నీవిల్లుమోగితే నీకత్తిమెరిసితే
పెద్దపులులు పారిపోతై
సింగాలె సెదరిపోతై
సిన్ని సిన్ని జంతువులు
సిక్కిపోతై నక్కిపోతై
గుండెపగిలి కూలిపోతై ॥ ఎం ॥

కోకిల—పాట

3. తొంగిసూస్తావేల సందమామ
తొలగిపో తొలగిపో సందమామ
నీకన్న అందాలె నిలువెల్ల అందాలె
సోకుసోకైనోడె నా రాజు

నీ సిగ్గు సితకంగ వస్తాడే
నీమచ్చ మాయంగ వస్తాడే
పాలమీగడకన్న పంచదారలకన్న
బల్ పసందైనోడె నా రాజు
నీమచ్చ మాయంగ వస్తాడే
నీ సిగ్గు సితకంగ వస్తాడే ॥ తోల ॥

గాయత్రి—పాట

4. ఎంత మనోహరమే—ఈ ప్రకృతి
ఎంత ప్రేమ మయమే ॥ ఎం ॥
ఎంత శాంతనే ఎంత ప్రసన్నమే ॥ ఎం ॥
మలయానిలుఁగిలిగింతలలోన
కిలకిలలాడే విరిచెలులారా
లలితమైన నాచెలి నవ్వులలో
కులికేసొంపుల కొల్లలాడితిర ॥ ఎం ॥
చలువనీడల సరికౌగిళుల
కలకలపాడే ఖగపతులారా
కమ్మని నాసఖుగానమాధురుల
అమ్మచెల్ల! మీరపహరించితిర ॥ ఎం ॥
కనులు మూసినా కనులు తెరచినా
కానుపించునీ కమనీయాకృతి
దీనత నేనడి యాసలదూలగ
లీనమైతె ఈ లీల ప్రకృతిలో
ఎందుగాంచుదాన, నిను నే
నెటులమరచుదాన ॥ ఎం ॥

బాటసారి — పాట

5. శాశ్వతమా ఇది శాశ్వతమా
మరుక్షణమేమో తెలియక
మిడిసిపడెడు మాయబ్రతుకు ॥ శా ॥
పసికాలపు ఆటలతో
పడుచుదనపు క్రీడలతో



ముదిమినాటి మూల్గులతో
ముగిసిపోవు మాయబ్రతుకు ॥ శా ॥

చెంచులు—డ్యాన్సు

6. ఆతళుక్కు ఆబెళుక్కు ఆకులుక్కు ఆపలుక్కు
హాయ్ హాయ్ వారె వా
సక్కాని సుక్కా రావే—రావె
సక్కెరంటి ముద్దులియ్య రావె ॥ స ॥
పారపప్పులిత్తాను జున్ను తేనెలిత్తాను
సరిగసీరలిత్తాను సారాయిలిత్తాను ॥ స ॥
సరిగసీర లేలనోయ్ సారాయి లేలనోయ్
సల్లనై నసూపునూసి సరసంగ మాటలాడి
మక్కువైన మనసు లీవోయ్—ఓ అందగాడా
మొక్కవోని మాటలీవోయ్ ॥ స ॥
మక్కువైన మనసులిత్తా
మొక్కవోని మాటలిత్తా
సుక్కలంటి కన్నులకు
సొక్కిపోయే పాణమిత్తా ॥ స ॥
మనసిచ్చి పాణమిచ్చి
మరసిపోక మన్నిత్తే
మనసు పాణాలలోన
మసలి మసలి మాయమాతా
ఆహాహా! మాయమాతా
మీగడంటి యెన్నెల
మెత్తాని ఉయ్యాల
ఊగి ఊగి కౌగిళ్ల ఉంగరాలు తిరుగుదాం
హాయ్ హాయ్ యెంత హాయ్
హాయిలోన మునిగిపోదాం ॥ స ॥

వసంతుడు—కోకిల

కో—నవ్వవోయ్ నారాజ నవ్వవోయ్
ఏది నవ్వవోయ్ ఇంత నవ్వవోయ్ ॥ న ॥

నిండు సెందురుకన్న
బొండు మల్లెలకన్న
కమ్మకస్తురికన్న
గమగమలరాజా
కనులెత్తి సూడవోయ్‌రాజ, నిండు
మనసిచ్చ నవ్వవోయ్ రాజ—నీ
నవ్వులో నామనసు రవ్వలై పువ్వులై
విరిసిపోతుందోయ్ మురిసిపోతుందోయ్ ॥ స ॥

వ—మొగలిపూరేకల్లె
ముత్యాలకోవల్లె
నారింజపండల్లె
నాజూకు పిల్లా
సెంతకూర్చుండవే పిల్లా—వేడి
సిన్నిముద్దియ్యవే పిల్లా—నీ
సిన్నిముద్దులలోన సిగిరించి నామనసు
అలరిపోతుందే పారలిపోతుందే ॥ న ॥

7. కో—ఉయ్యాల లూగుదాముయ్యాల—పూల
ఉయ్యాల లూగుదాముయ్యాల
మబ్బులో సెందురుడు
మాయమైపొయ్యాడు
మనమింక కౌగిళ్ల
మైమరచి హాయిగా ॥ ఉ ॥

8. తెలియగా తరమా—నీమాయ
దేవదేవ! బ్రహ్మాదులకైనా ॥ తె ॥
భువనావళి నీమాయ లీలల
బొంగరాలవలె తిరుగుచుండుగద
తెరపై బొమ్మల తీరున జీవుల
తిరుగబోర్ల నాడించెద వాహా ॥ తె ॥

గాయత్రి

9. ఏజాడ వెదకుదానా—ఓ సఖా
ఈ జన్మమిక విఫలమేనా ॥ ఏ ॥



నీలిమబ్బులగాంచి నీటుగా నటియించు
నెమిలి నాట్యాలకై నిలచి మైమరచితివ ॥ ఏ ॥

గాయత్రి.

తుమ్మెదలు పొదరిండ్ల
ఝుమ్మనుచు శ్రుతిసేయ
కమ్మగా సామగీ
తులుపాడి సోలితివ ॥ ఏజాడ ॥

గాయత్రి.

జలదేవతలు నిన్ను
సెలయేటి జలజలల
శాంతగతి ధ్యానములు
సలుప జోకొట్టిరా ॥ ఏజాడ ॥

గాయత్రి.

10. రామనామమే—శ్రీ
రామనామమే—మధుర మధురమే ॥ రా ॥
ప్రేమామృతమే భవభయహరమె ॥ రా ॥
కామమోహములు కరగిపోభగా
కలుషతిమిరములు తొలరిపారగా
గాఢమైన అజ్ఞానము బాపగ
కల్యాణానందముల నొసగగా ॥ రా ॥

వాల్మీకి—గాయత్రి.

భజశ్రీరాఘవ సీతారాం ॥
భవసంతరణం భక్తతారకం
బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపం
భజరామం భజరామం
భజశ్రీరాఘవ సీతారాం ॥

మంగళం.